ఫ్లెక్సీలను తొలగించినంత మాత్రాన

అభిమానాన్ని చెరపలేరు

- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి టౌన్, అక్టోబర్ 5 : ఫ్లెక్సీలను తొలగించినంత మాత్రాన ప్రజల గుండెల్లో నిరంజన్‌రెడ్డిపై ఉన్న అభిమానాన్ని, ఆయన చేసిన అభివృద్ధిని ఎన్నటికీ మరిచి పోలేరని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, పట్టణ అధ్యక్షుడు రమేశ్ గౌడ్, అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి జన్మదిన వేడుకలు సందర్భంగా పట్టణంలో వేసిన ఫ్లెక్సీలను రాత్రి రాత్రికే అధికారులపై ఒత్తిడి తెచ్చి తొలగించడ మేటని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ బీఫాం మీద గెలిచి డబ్బుతో చైర్మన్, వైస్ చైర్మన్లు అయ్యి కనీసం మాజీ మంత్రికి గౌరవం ఇవ్వకుండా ఫ్లెక్సీలు తొలగించటే వారి కక్షపూరిత చర్యలకు ఇదే నిదర్శనమన్నారు. ప్రజలు మంచి పనులు చేస్తారనే ఎమ్మెల్యేను గెలిపిస్తే ఏడాది అయినా మాజీ మంత్రిని తిట్టడమే పనిగా పెట్టుకున్నారని, కక్షపూరిత చర్యలకు పాల్పడడం వారి రాజకీయ అవగాహనారాయిత్యానికి నిదర్శనమన్నారు. ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను ఏర్పాటు చేసే ప్రదేశానికి ఎంత ఫీజు చెల్లించాలో కలెక్టర్, మున్సిపల్ కమిషన్లు నిర్ణయించాలన్నారు. గతంలో కూడా తాము చైర్మన్ పదవులు చేశామని, కానీ హేయమైన చర్యలు, కక్షపూరితమైన చర్యలకు పాల్పడ లేదని విమర్శించారు. 25 ఏండ్ల పాటు ఎన్నో ఉద్యమాలు, ఈ ప్రాంత అభివృద్ధి కోసం కృషి చేశారని, అభివృద్ధిని మరిపించేందుకు ఫ్లెక్సీలను తొలగించే దుర్మార్గపు చర్యలు, విషపూరిత కుట్రలకు తెర తీశారన్నారు. గతంలో ఫ్లెక్సీలు ఎవరు ఏర్పాటు చేసిన కనీసం వారంరో జులపాటు వారికి సమయం ఇచ్చేవారమన్నారు. వనపర్తిలో రాజ కీయ పార్టీలు హుందాగా వ్యవహరించేవని నేటి పాలకులు కక్షపూరితంగా అభిమానులు కట్టిన ఫ్లెక్సీలను తొలగించ డాన్ని తీవ్రంగా ఖండించారు. వారికి సరైన సమయంలో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హితవు పలికారు. సమావేశంలో మీడియా కన్వీనర్ అశోక్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాణిక్యం, ప్రధాన కార్యదర్శి పరంజ్యోతి, ఉంగ్లం తిరుమల్, రహీం, ఇమ్రాన్, గిరి, జోహేబ్ హుస్సేన్, చిట్యాల రాము, సునీల్, రమేశ్, తోట శ్రీను తదితరులు ఉన్నారు.

10న సింగిల్ విండో కార్యాలయం ప్రారంభం

- డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి

జిల్లా ఘనపురం, అక్టోబర్ 5: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సింగిల్‌విండో కార్యాలయాన్ని ఈ నెల 10వ తేదీన ప్రారంభించనున్నట్లు డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. శనివారం సింగిల్‌విండో కార్యాలయం, గోదాం సదుపాయాలను, వసతులను పరిశీలించారు. ముందుగా సింగిల్‌విండో అధ్యక్షుడు మురళీధర్‌రెడ్డి చైర్మన్‌కు శాలువాతో సన్మానించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే కార్యాలయ పనులు పూర్తయ్యాయని, ప్రారంభోత్సవానికి నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లురవి, వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. ప్రారంభోత్సవానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

కార్యక్రమంలో సింగిల్‌విండో ఉపాధ్యక్షుడు క్యామరాజు, డైరెక్టర్ కృష్ణయ్య గౌడ్, సింగిల్‌విండో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు అందజేత

జిల్లా ఘనపురం, అక్టోబర్ 5: మండల కేంద్రంలోని ఐదుగురికి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను శనివారం ఏఐసీసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి , కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ప్రసాద్, మండల నాయకులతో కలిసి నేరుగా లబ్ధిదారుల ఇంటింటికీ వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ సీఎం సహాయనిధి అండగా ఉంటుందని, వివిధ కారణాలతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం సీఎం సహాయనిధికి దర ఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను బాధితులకు అందజేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు విజయ్‌కుమార్, గంజాయి రమేశ్, డాక్టర్ నరేందర్‌గౌడ్, దామోదర్ రెడ్డి, దేవన్నయాదవ్, బాల్ రెడ్డి, వాస నాగేశ్వర్, వెంకట్రాములు గౌడ్, యాదయ్య, ముజా హిద్ అజీమ్, ఎల్లగౌడ్, బాలరాజ్, వెంకటరాజు, భరత్ సాగర్, ఆంజనేయులు, రాజేందర్ గౌడ్, నాగేంద్ర గౌడ్, జిల్లెల్ల ప్రవీణ్‌కుమార్ రెడ్డి, భాస్కర్, గట్టు, రాజు పాల్గొన్నారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ADB శాంతినగర్ శాఖ (03746),రాయిచూర్ రోడ్, శాంతినగర్, జోగులాంబ గద్వాల్ జిల్లా-509126, టిఎస్
స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి **రుణగ్రహీత శ్రీ ఎన్.అరుణ, మెసర్స్ అజయ్ కుమార్ ఫిల్లింగ్ స్టేషన్ యాజమాని** వారికి **29-07-2024 తేదీగల డిమాండ్ నోటీసు** జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం **రూ. 35,83,261/- (ముప్పై ఐదు లక్షల ఎనభై మూడు వేల రెండు వందల అరవై ఒక్క రూపాయలు మాత్రమే)** + 27-07-2024 (తేదీ) నుండి వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.
రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) సెక్షన్ క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **30 సెప్టెంబర్, 2024న** స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/గ్యారంటార్‌కు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు **రూ. 35,83,261/- మరియు 27.07.2024 (తేది) నుండి భవిష్యత్ వడ్డీ, ఖర్చులు కలిపి సదరు** మొత్తం కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీత/గ్యారంటార్‌ను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి యజమాని: ఎన్.శ్రీనివాసులు తండ్రి బోజ్జన్న, వయస్సు 60 సంవత్సరాలు, నివాసం: శాంతినగర్, వడ్డేపల్లి మండలం, గద్వాల్ జిల్లా-509126
జోగులాంబ గద్వాల్ జిల్లా రిజిస్ట్రేషన్ పరిధిలో, 90 సెంట్లు విస్తీర్ణం, జోగులాంబ గద్వాల్ జిల్లా, వడ్డేపల్లి మండలం, శాంతినగర్, రాయిచూర్ రోడ్ దగ్గర, సర్వే నెం.143 మరియు 144/6లో ఖాళీ భూమి కలిగిన ఆస్తి యావత్తు, **రిజిస్టర్ సేల్ డీడ్ నెం.1386/2011 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం:** కొనుగోలుదారు భూమి, **తూర్పు:** డోలు సుంకన్న భూమి, **పడమర:** నాగశేషులు భూమి, **దక్షిణం:** రాయిచూర్ రోడ్. **రిజిస్టర్ సేల్ డీడ్ నెం.5191/2010 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం:** కొనుగోలుదారు భూమి, **తూర్పు:** కొనుగోలుదారు భూమి, **పడమర:** నాగశేషులు భూమి, **దక్షిణం:** కొనుగోలుదారు భూమి. **రిజిస్టర్ సేల్ డీడ్ నెం.2236/2004 ప్రకారం సరిహద్దులు: ఉత్తరం:** గ్రామ చెరువు దారి, **తూర్పు:** డోలు సుంకన్న మిగిలిన భూమి, **పడమర:** RDS కెనాల్, **దక్షిణం:** రాయిచూర్ రోడ్.
తేది: 30-09-2020 ప్రదేశం: జోగులాంబ గద్వాల్ సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME
I, **SYED TAJ HUSSAIN** S/o **SYED NOOR ALAM HUSSAIN**, R/o H.No.5-4-85/F/19/5, Tayyab Nagar Mahabubnagar Town & Dist, My old name is **TAJ HUSSAIN** S/o **NOOR ALAM.** I, have Changed my name as **SYED TAJ HUSSAIN** S/o **SYED NOOR ALAM HUSSAIN.**

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

WANTED PLOTS
★హైదరాబాద్, హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కోహెడ, పసుమాముల, అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, శ్రీమిత్ర, జనచైతన్య, గ్రీన్‌సిటీ, మౌంట్ ఒపేరా, సింగరేణికాలనీలో ప్లాట్లు కొనబడును. No Broakers. 9553973999 / 6303049720.
NT-336725-All

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331783-All

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

'డబుల్ ' ఇండ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

- కలెక్టర్ సంతోష్

గద్వాల, అక్టోబర్ 5 : దౌదర్‌పల్లి శివారులో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లను శనివారం కలెక్టర్ సంతోష్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి అధికారులతో మాట్లాడి పనుల పురోగతి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రకాల సదుపాయాలతో సకాలంలో ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డబుల్ బెడ్రూం ఇండ్లకు అవసరమైన నీటి సరఫరా విద్యుత్ సౌకర్యాలు వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. ఇండ్ల నుంచి బయటకు వచ్చే మురుగు కోసం డ్రైనేజీలు ఏర్పాటు చేయాలన్నారు.సెప్టిక్ ట్యాంకుల పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. పరిసరాల సుందరీకరణ పనులు వెంటనే చేపట్టాలని సంబంధిత శాఖ అధికారులు ఆదేశించారు. నాణ్యతతో ఇండ్ల నిర్మాణాలు చేపట్టి త్వరగా పూర్తిచేయాలన్నారు. ఇండ్లకు అవసరమైన అన్ని మౌలిక వసతులు వెంటనే కల్పించాలని అధికారులకు ఆదేశించారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, విద్యుత్‌శాఖ అధికారి లక్ష్మీనాయక్, అధికారులు దామోదర్‌రావు, లక్ష్మన్న, శ్రీధర్‌రెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

డబుల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న కలెక్టర్

కార్మికుల హక్కుల కోసం నిరంతర పోరాటం

తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించి కార్మికుల హక్కుల కోసం నిరంతరం కృషిచేసిన మహనీయుడు గడ్డం వెంకట స్వామి అని కలెక్టర్ సంతోష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య సరమయోధుడు కేంద్రమాజీ మంత్రి గడ్డం వెంకటస్వామి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లక్ష్మీ నారాయణ,ఏవో వీరభద్రప్ప, అధికారులు కాంతమ్మ, రమేశ్‌బాబు, సరోజమ్మ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లిఫ్ట్ పంపుహౌస్‌లో పడి వృద్ధుడు మృతి

అమరచింత, అక్టోబర్ 5: అమరచింత ఎత్తిపోతల పథకం లిఫ్ట్ పంపుహౌస్‌లో పడి వృద్ధుడు మృతి చెందిన ఘటన శనివారం చోటు చేసుకున్నది. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం అమరచింత పట్టణానికి చెందిన ఎరుకలి చిన్నబుచ్చన్న (65)స్నానం చేసేందుకు శుక్రవారం ఉదయం పట్టణ శివారులోని లిఫ్ట్ పంపు వద్దకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. శనివారం మధ్యాహ్నం రెండు గంటల ప్రాంతంలో పంపుహౌస్‌లో గుర్తు తెలియని శవం లభ్యం అయ్యినట్లుగా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అక్కడికి వెళ్లి పరిశీలించగా మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. మృతుడి కుమారులు శాంతన్న, వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆత్మకూర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

లోన్ యాప్‌లో రూ.19వేలు మాయం

అమరచింత, అక్టోబర్ 5: ఫేస్‌బుక్‌లో లింక్ క్లిక్ చేయడం ద్వారా పరిచయమైన వ్యక్తి మాయమాటలు నమ్మి నగదు పోగొట్టుకున్న ఘటన ఆలస్యంలో వెలుగులోకి వచ్చింది. ఎస్సై సురేశ్ కథనం ప్రకారం మండలంలోని నందిమల్ల ఎక్స్ రోడ్డు గ్రామంలో నివాసం ఉంటున్న నరేశ్ కుమార్ రెండు రోజుల కిందట ఫేస్‌బుక్‌లో ఓ అనధికార లింక్‌ను క్లిక్ చేశాడు. దీంతో లింక్ సంబంధించిన వ్యక్తులు ఫోన్ చేసి ఇండియన్ బుల్ యాప్ ద్వారా రూ.5లక్షలు రుణం ఇస్తామని నమ్మబలికాడు. దీని కోసం ముందుగా కొంత నగదు డిపాజిట్ చేయాలని సూచించాడు. దీంతో నరేశ్‌కుమార్ అతని సూచన మేరకు రూ.19,588 ఖాతాలో డిపాజిట్ చేశాడు. యాప్ నిర్వాహకుల నుంచి ఎటువంటి లోన్ రాకపోవడంతో తాను మోసపోయానని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఆందోళన

అమరచింత, అక్టోబర్ 5: ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజావ్యతిరేకపాలన కొనసాగిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రజావ్యతిరేక విధానాలపై ఈనెల 15వ తేదీ నుంచి దేశవ్యాప్తంగా సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ వెల్లడించారు. మండలకేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మండల స్థాయిలో వారం రోజులపాటు చేపట్టనున్న ఆందోళన కార్యక్రమంలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని నిరసనను తెలియజేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపితోపాటు సీపీఎం నాయకులు ఆజయ్, వెంకటేశ్, రమేశ్, బుచ్చన్న ఉన్నారు.

రైతులు జాగ్రత్తలు పాటించాలి

వడ్డేపల్లి, అక్టోబర్ 5 : పొలాల్లో పురుగు మందులు పిచికారీ చేసే సమమంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏఈవో భరత్‌సింహా రామాపురం రైతులకు అవగాహన కల్పించారు. పురుగుమందుల డబ్బాలపై లేబుల్ లేకుంటే కొనరాదని, బిల్లులు తప్పకుండా తీసుకోవాలన్నారు.

ఎల్ ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ

గద్వాల, అక్టోబర్ 5 : భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి దాఖలైన ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ అధికారులను ఆదేశించారు. శనివారం అదనపు కలెక్టర్ తన చాంబర్‌లో అన్ని మండలాల ఆర్ఐలు, ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించాలన్నారు. ముందుగా అన్ని దరఖాస్తుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను సర్వే నెంబర్ వారీగా సంబంధిత రెవెన్యూ గ్రామం, మున్సిపాలిటీలో బృందాలు క్షేత్రస్థాయి పరిశీలించి జీపీఎస్ ద్వారా సదరు భూమి కోఆర్డినేషన్ పక్కాగా నమోదు చేయాలన్నారు. అదే సమయంలో ఈ భూములు నీటి వనరుల బఫర్‌జోన్, నాలా చెరువులు, హెరిటేజ్ బిల్డింగ్, డిఫెన్స్ ల్యాండ్ పరిధిలో ఉన్నాయా లేదా అని పరిశీలించాలన్నారు. బృందంలోని సభ్యులందరూ లాగిన్ అయ్యే విధంగా చూడాలన్నారు. సమావేశంలో అధికారులు కుర్మన్న అన్ని మండలాల ఇరిగేషన్ ఏఈలు,ఆర్ ఐలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారులు

ప్రైవేట్ దవాఖానల తనిఖీ

- సాయికృప దవాఖానకు నోటీసులు జారీ

గద్వాల టౌన్, అక్టోబర్ 5 : జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ దవాఖానలను వైద్యాధికారులు సంధ్యారాణి, ప్రసూనరాణి, రాజులు శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సాయికృప దవాఖానలో రికార్డులను పరిశీలించారు. నెలవారి రిపోర్టులు జిల్లా శాఖకు సకాలంలో పంపడం లేదని, రికార్డుల నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందని గుర్తించారు. ఈ మేరకు దవాఖానకు నోటీసులు జారీ చేశారు. ప్రతి దవాఖానలో హెల్త్ ఫేసిలిటి రిజిస్ట్రేషన్, క్వాలిఫైడ్, బయో మెడికల్ వేస్ట్, పొల్యూషన్ సర్టిఫికెట్లు తప్పనిసరి ఉండాలని సూచించారు. ఓపీ రిజిస్టర్, కేషీట్స్, కాన్సుల రిజిస్టర్, రెఫరల్ రిజిస్టర్ తదితర రికార్డులు ఉండాలని సూచించారు. లేకపోతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట మదు సూధన్ రెడ్డి, రామాంజనేయులు తదితరులు ఉన్నారు.

ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పకడ్బందీగా చేపట్టాలి

- అదనపు కలెక్టర్ నర్సింగరావు

అయిజ, అక్టోబర్ 5 : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పకడ్బందీగా చేపట్టాలని అదనపు కలెక్టర్ నర్సింగారావు అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని మూడో వార్డులో నిర్వహిస్తున్న సర్వేను ఆర్డీవో రాంచందర్‌తో కలిసి అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఫ్యామిలీ డిజిటల్ కార్డు కోసం సర్వే చేసేందుకు పైలట్ ప్రాజెక్టు కింద జిల్లాలో అయిజ మున్సిపాలిటీలోని మూడో వార్డు, అలంపూర్ మండలం ర్యాలంపాడు, కేటీదొడ్డి మండలం మైలోనిగడ్డ గ్రామాలను ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. అయిజ పట్టణాలోని మూడో వార్డు, ర్యాలంపాడ్‌తోపాటు మైలోనిగడ్డ గ్రామాల్లో డిజిటల్ కార్డు సర్వే ముమ్మరంగా జరుగుతుందన్నారు. ఈనెల కార్యక్రమంలో తాసీల్దార్ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ లక్ష్మి రెడ్డి, మున్సిపల్ మేనేజర్ అశోక్‌కుమార్ రెడ్డి, ఆర్ఐ మద్దిలేటి, మున్సిపల్, రెవెన్యూ, డీలర్లు పాల్గొన్నారు.

అయిజ పట్టణంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వేను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ నర్సింగరావు

గద్వాల నర్సింగ్ కళాశాలలో బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి

గట్టు కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు

మల్దకల్ ఐసీడీఎస్ కార్యాలయంలో బతుకమ్మ అడుతున్న అంగన్‌వాడీ టీచర్లు

ఘనంగా బతుకమ్మ సంబురాలు

గద్వాల /ధరూర్, అక్టోబర్ 5: జిల్లా కేంద్రంలోని ప్రభుత్వనర్సింగ్‌కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధరూర్ జూనియన్ కళాశాలలో బతుకమ్మ సంబురాలు శనివారం ఘనంగా నిర్వహించారు. నర్సింగ్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబురాల్లో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి పాల్గొని బతుకమ్మను నెత్తిన పెట్టు కొని కళాశాల విద్యార్థినులతో కలిసి సందడి చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతమ్మ, వైస్ ప్రిన్సిపాల్ రీనా ఏవో శ్రీధర్‌రెడ్డి,ఆధ్యాపకులు లక్ష్మీ, మహిళా నాయకురాలు రాధ తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరన్న ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి ఆట పాటల్లో పాల్గొన్నారు. ధరూర్‌లో ప్రభుత్వ జూనియన్ కళాశాలలో విద్యార్థినులు బతుకమ్మలతో ర్యాలీగా వైఎస్సార్ చౌరస్తాకు తరలివచ్చి నృత్యాలను చేశారు. అనంతరం బతుకమ్మలను నది, చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హృదయరాజ్, అధ్యాపకులు సత్యనారాయణ, రాజేశ్వర్, కాశీ విశ్వనాథ్, రవికుమార్, తులసీ శ్రీనివాసులు, లైబ్రేరియన్ రమేశ్, వీరేశ్, బీచుపల్లి, జయన్న, గుణశేఖర్, మద్దిలేటి, చిన్న నర్సింహులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలో..

వనపర్తి టౌన్, అక్టోబర్ 5: జిల్లాకేంద్రంలోని పలు ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలల్లో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ బాలికల, బాలురు, స్కాలర్స్, సీ.వీ రామన్, జాగృతి కళాశాలల్లో విద్యార్థులతో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీరొక్కపూలతో బతుకమ్మలను పేర్చి గౌరమ్మలను తయారు చేసి ఆడిపాడారు. బొడ్డెమ్మలు కొడుతూ తెలంగాణ ఆటపాటలతో దుందాం చేశారు. కార్యక్రమంలో స్కాలర్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, ఎస్వీఎమ్మార్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగరాజు, అధ్యాపకులు చాంద్‌పాషా, చంద్రమౌళి, విజయ్ తదితరులు ఉన్నారు.

అయిజ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ..

పాన్‌గల్, అక్టోబర్ 5: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు వివిధ రంగురంగుల పూలను తెచ్చి బతుకమ్మలను తయారు చేశారు. బొడ్డెమ్మ పాటలు, నృత్యాలు చేస్తూ సంబురాలు చేసుకున్నారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్స్‌పాల్ సుదర్శన్‌రెడ్డి, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురం జూనియర్ కళాశాలలో..

పెబ్బేరు, అక్టోబర్ 5 : శ్రీరంగాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బతుకమ్మ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు బతుకమ్మలను తలపై పెట్టు కొని ప్రదర్శన నిర్వహించారు. అనంతరం నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

ఐసీడీఎస్ ఆధ్వర్యంలో..

మల్దకల్, అక్టోబర్ 5 : మండలకేంద్రంలోని శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు (ఐసీడీఎస్) ఆధ్వర్యంలో శనివారం అంగన్‌వాడీ టీచర్లు బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సీడీపీవో నాగరాణి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి నేత్తిపై పెట్టుకొని ఆడిపాడారు. ఆనంతరం బతుకమ్మలను దగ్గరల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో మల్దకల్, గట్టు, అయిజ మండలాలకు చెందిన అంగన్‌వాడీ టీచర్లు, సూపర్ వైజర్లు పాల్గొన్నారు.



వనపర్తి డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

అమరచింత మండలంలో..

అమరచింత, అక్టోబర్ 5 : బతుకమ్మ పండుగను మండలంలోని వివిధ గ్రామాలు, మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఐసీడీఎస్ మండల సూపర్‌వైజర్ నర్మదతోపాటు అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పెద్దఎత్తున వివిధ రంగుల పూలతో బతుకమ్మను పేర్చి ఆడిపాడారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు జగదాంబ, సుజాత మహిళా సంఘాల సభ్యులు, గర్భిణులు, బాలింతలు, బాలికలు పాల్గొన్నారు.

అలంపూర్ ప్రభుత్వ కాలేజీలో